నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్

బుధవారం 22 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 22, 2023 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD | పేజీలు PAGES : 12


## ఖర్చులు ఎలా భరిస్తరు?



తాండూర్, నవంబర్ 21 : తెలంగాణ రాష్ట్రంలో రైతులంతా సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారు. కాంగ్రెసోళ్లు చెప్పినట్లు 10 హెచ్‌పీ మోటర్లు బిగించాలంటే రూ. లక్షకు పైగా ఖర్చు వస్తుంది. ఆ ఖర్చును రైతులు ఎలా భరిస్తరు. కాంగ్రెస్ హామీలను నమ్మే స్థితిలో రైతులు లేరు. ఆ పార్టీ మళ్లీ వస్తే కరెంట్ కష్టాలు తప్పవు. ఎవుసానికి 3 గంటల కరెంటు చాలని, మూడు గంటల్లో మూడెకరాలు పారుతుందని అవగాహన లేకుండా మాట్లాడుతున్నరు. వాళ్ల తీరు చూస్తుంటే ఎవుసం బంద్‌చేయడం ఖాయమనిపిస్తోంది.

**- జడ నాగులు, రైతుకూలీ, కొత్తపల్లి,**

## పట్వారీలకు పైసలిచ్చే బాధ తప్పింది..



జైపూర్, నవంబర్ 21 : ధరణితో పట్వారీలకు పైసలిచ్చే బాధతప్పింది. భూమి రిజిస్ట్రేషన్ అంటే ఆన్‌లైన్‌లో అమ్మిన వారి వివరాలు, కొన్నవారి వివరాలు నమోదు చేసుకుని స్లాట్ బుక్ చేసుకుంటే అదే రిజిస్ట్రేషన్ పూర్తి అయిపోతుంది. గతంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం వెళ్లి రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక ఆన్‌లైన్‌లో ఎక్కేందుకు పట్వారీల చుట్టూ తిరిగి యాష్టకచ్చేది. కొందరు పలుకుబడులతో మార్చుకునేవారు. గిప్పుడు అలా కాదు ఆన్‌లైన్‌లో స్లాట్‌బుక్ చేసుకొని వేలు ముద్ర పెడితేనే భూమి బదలాయింపు జరుగుతుంది. మేమంతా కేసీఆర్ వెంటే ఉంటాము.

**- కామెర మల్లేశ్, రైతు, రామరావుపేట**



# ధరణి పోతే అరిగోసే..

**'హస్తం' నేతల ప్రకటనపై అన్నదాతల్లో ఆందోళన**

.. మధ్యపేజీలో

**"దశాబ్దాల భూ సమస్యలకు** పరిష్కారం చూపుతున్న ధరణిపై కాంగ్రెస్ అక్కసు వెళ్లగక్కుతున్నది. పైసా ఖర్చులేకుండా సులభంగా.. వేగంగా.. పారదర్శకంగా రిజిస్ట్రేషన్‌లు సాగుతుంటే ఓర్వలేక పోతున్నది. అధికారంలోకి రాంగనే ఆ పోర్టల్‌ను ఎత్తేస్తమని చెబుతున్నది. గదే జరిగితే పటేల్, పట్వారీ వ్యవస్థకు మళ్లా బీజం పడుతది. దోపిడీ మొదలైతది. పైరవీకారులు, లంచావతారులు పుట్టుకొస్తరు. కాసులిస్తే భూ రికార్డులు సైతం తారుమారు చేస్తరు. మళ్లా కొట్లాటలు మొదలైతయి. ఆఫీసులు, కోర్డుల చుట్టూ తిరగాల్సి వస్తది.'' అని రైతులు మండిపడుతున్నారు. హస్తం నేతల రోజుకో ప్రకటనపై వారంతా ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునగడం ఖాయమని, రైతుపక్షపాతి అయిన బీఆర్‌ఎస్‌కే అండగా నిలుస్తామని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**- మంచిర్యాల, నవంబర్ 21**
**(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

- కౌలుదారు కాలంతో తిప్పలు తప్పవంటూ ఆగ్రహం
- మళ్లీ పటేల్, పట్వారీ వ్యవస్థకు బీజం పడుతుందని మండిపాటు
- ఆఫీసులు, కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి వస్తుందని ఆవేదన
- కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుడు ఖాయమంటున్న భూమి పుత్రులు



# 10 హెచ్‌పీ.. తడికి మోపెడు..

**పెద్ద మోటరుతో రైతులను ఆర్థికంగా దెబ్బ తీసేందుకు కాంగ్రెస్ కుట్ర**

- అన్నదాతలపై పంపు సెట్లు, పైపులు, వైర్లు, స్టార్టర్లు, మెకానిక్‌లు, కూలీల భారం
- ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపు భారం పడి కాలిపోయే అవకాశం
- మూడు గంటల కరెంటుతో బతుకులు ఆగమవుతాయని ఆగ్రహం

.. మధ్యపేజీలో



**కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏమైతది..** వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు పోయి మూడు గంటల విద్యుత్ వస్తది. ఈ మూడు గంటల కరెంటుతో ఒక్క మడి కూడా పారదు. ఫలితంగా పంటలు ఎండి, భూములు నెర్రలువారి దిగుబడులు తగ్గుతయ్. పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతులు కాడి వదిలేసే పరిస్థితులు వస్తాయి. మన వద్ద సాధారణంగా 3,5 హెచ్‌పీ మోటర్ వాడుతం. కాంగ్రెసోళ్లు 10 హెచ్‌పీ వాడాలని చెబుతున్నరు. ఈ పెద్ద మోటర్ కొనాలంటే మోటర్, పంపు సెట్లు, పైపులు, వైర్లు, స్టార్టర్లు, మెకానిక్‌లు, కూలీలకు కలిపి రూ.ఒక లక్షకుపైగా డబ్బులు అవుతాయి. ఈ డబ్బులు ఎవరిస్తరు. కాంగ్రెసోళ్లు చెప్పడం తప్పా ఇవ్వరు. మరీ రైత న్నలే భరించాలి. వీటిని కొనాలంటే అప్పు లు చేయాలి. లేకపోతే భూములు అమ్ముకోవాలి. పాత మోటర్లను తుక్కు కిందికే అమ్మాలి. ఇంకా.. పంట నష్టం వస్తది. పెద్ద మోటర్లతో అదనపు భారం పడి తడిసి మోపెడు అవుతది. దీనికి తోడు ట్రాన్స్‌ఫార్మర్ల మీద లోడు పడి కాలిపోయే దుస్థితి ఉంది. వీటన్నింటికంటే కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వకుంటే సరిపోతుందని రైతన్నలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**- మంచిర్యాల, నవంబర్ 21**
**(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

..2లో



తాండూర్ మహేశ్వరి జిన్నింగ్ మిల్‌లో సోదాలు చేస్తున్న ఐటీ అధికారులు

# ఐటీ దాడుల కలకలం

- మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో సోదాలు
- ఏకకాలంలో పలుచోట్ల దాడులు చేసిన అధికారులు
- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో లావాదేవీలపై ఆరా
- పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారుల ప్రకటన

# ప్రచార కోలాహలం

- క్యాంపెయిన్‌లో దూసుకుపోతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థులు
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మోసాలను ఎండగడుతూ ప్రచారం
- జయహో బీఆర్‌ఎస్ నినాదాలతో హోరెత్తుతున్న పల్లెలు

.. లోపలి పేజీల్లో



దండేపల్లి : నంబాలలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు



జైపూర్ : టేకుమట్లలో చెన్నూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, విప్ బాల్క సుమన్‌కు ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు



బెల్లంపల్లి : కాంటా చౌరస్తా వద్ద రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య